

'ఎకో' దంతుడు

వినాయక చవితి.. హిందువుల తొలిపూజ. చిన్నారుల నుంచి పెద్దల వరకూ సందడిగా చేసుకునే పండుగ. ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. ఏకదంతుడు బహురూపాల్లో కొలువుదీరనున్నాడు. భక్తిగా పూజించే వినాయక విగ్రహాల విషయంలో పర్యావరణవేత్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మట్టి విగ్రహాలను పెట్టాలని సూచిస్తున్నారు. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు వినాయక విగ్రహాలు వద్దు.. పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలు ముద్దు' అంటూ ప్రచారం చేస్తున్నారు. రంగుల విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇనుము, సింథటిక్ రంగులతో పాదరసం, క్రోమియం, సీసం, లెడ్ ఆర్సానిక్ తదితర విషపూరిత రసాయనాలను వాడుతున్నారు. వీటితో పర్యావరణానికి, జీవరాశులకు ప్రమాదం ఏర్పడుతుంది.



- పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలే ముద్దు
- ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలతో ప్రకృతికి చేటు
- రసాయనాలు, రంగులతో జీవ వైవిధ్యానికి విఘాతం
- అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలు

మట్టి గణపతి.. మనసా స్మరామి

సండే స్పెషల్ SUNDAY SPECIAL

కామారెడ్డి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మట్టి గణపతులను ప్రతిష్ఠిస్తే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం. వీటిలో కెమికల్స్ ఆర్టిఫిషియల్ రంగులు వాడకుండా మట్టితో తయారు చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. మట్టి గణపతులను సైతం వివిధ రూపాల్లో పెద్ద సైజ్‌లో కూడా తయారు చేసి విక్రయిస్తున్నారు. మట్టి గణపతుల తయారీలో ఎక్కువ ఫ్రెండ్లి కలర్స్ వాడతారు. ఆకులు. పువ్వుల వల్ల ఈ రంగులు తయారవుతాయి. వీటి వల్ల ప్రమాదం ఏమి ఉండదు. చెరువు మట్టితో గణపతులను తయారు చేస్తున్నారు. మట్టి గణపతుల్లో సాధారణ స్థాయి నుంచి డెకోరేషన్ వినాయకులను కూడా విక్రయిస్తున్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి చెరువులో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్య నివారణను అరికట్టడమే కాకుండా చెరువుల్లో పూడికతీసిన మట్టి పంటలకు ఎరువులుగా వినియోగించే అవకాశం ఉంటుంది. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు అవగాహన కల్పిస్తున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ప్రమాదం..

వినాయకులను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదు. మట్టిలో కలవదు. నిప్పుకూ దహనం కాదు. దీనిలో ముడిపదార్థం జిప్సం. చెరువుల్లో, ఇతర నీటి వనరుల్లో ఈ విగ్రహాలను వేస్తాం. వాటి తయారీలో వాడే హానికారక రసాయనాలతో డయేరియా, చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉంది. తగరంతో చర్మ వ్యాధులు వస్తాయి. చర్మం రంగు మారుతుంది. స్కిన్ క్యాన్సర్‌కు ఆస్కారం ఉంది. ఆర్సానిక్ వల్ల తల వెంట్రుకలు ఊడతాయి. సీసం వల్ల కడుపునొప్పి వస్తుంది. శరీర పటుత్వం తగ్గుతుంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసిన నీటిని వినియోగిస్తే వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంది. మితిమీరిన శబ్దం, వాయు, పర్యావరణ కాలుష్యం వల్ల భవిష్యత్ తరాలకు మాత్రమే కాదు ప్రస్తుత మానవ జాతికి మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

(మిగతా 8వ పేజీలో)

వినాయక చవితి ఉత్సవ ఏర్పాట్లపై సీపీ సమీక్ష 8లో..

పోచారం ప్రాజెక్టులో

19 అడుగులకు చేరిన నీటి మట్టం

- ప్రాజెక్టులోకి 1771 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



పోచారం ప్రాజెక్టులో 19 అడుగులకు చేరిన నీటిమట్టం

నాగిరెడ్డిపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం శనివారం సాయంత్రానికి 19 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు (1.820 టీఎంసీలు) కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 19 అడుగులకు (1.562 టీఎంసీలు) చేరింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలోని మండలాల్లో కురిసిన వర్షాల కారణంగా లింగంపేట, గుండారం వాగుల ద్వారా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 1771 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు ప్రాజెక్టు డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోకి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో ప్రాజెక్టులో నీటి మట్టం 19 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టులో నీటిమట్టం 17 అడుగులు ఉండగా ఖరీఫ్ పంటల సాగు కోసం బుధవారం నీటి పారుదల శాఖ ఎస్సీ మల్లేష్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. బుధవారం ప్రాజెక్టులో 17 అడుగుల నీటిమట్టం ఉండగా, శనివారం నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 19 అడుగులకు చేరుకుంది. దీంతో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు కోసం ఎలాంటి నీటి కొరత లేకుండా అయిందని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చేపా.. చేపా.. ఎప్పుడొస్తావు!



- ఉచిత చేప పిల్లల పంపిణీపై నీలినీడలు
- ఈ ఏడాది ఉచిత చేప పిల్లలపై ఊసే ఎత్తని ప్రభుత్వం
- చివరకు అదును దాటకా మొక్కుబడి ప్రక్రియ
- ఇంకా ఖరారు కాని టెండర్ల ప్రక్రియ
- ప్రతీ ఏటా టెండర్ల నుంచి పంపిణీ వరకు జాప్యం
- జిల్లాలో 227 మత్స్య సహకార సంఘాలు

కామారెడ్డి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పదేళ్లగా అమలు చేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఈ యేడు ఉచిత చేపపిల్లల పంపిణీపై ప్రభుత్వం ఊసే ఎత్తడం లేదు. జూలై గడిచినా టెండర్లు వేయకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన నెలకొంటుంది. దీంతో అసలు చేపపిల్లల పంపిణీ ఉంటుందా.. లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అదను దాటక చేప పిల్లలు విడుదల చేస్తే ఎదుగుదల ఉండదనే దీంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని సకాలంలో చేప పిల్లలను పంపిణీ చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నా రు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో మొత్తం 227 మత్స్యసహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో ప్రాథమిక మత్స్యసహకార సంఘా లు 185, మహిళ మత్స్యశాఖ సహకార సంఘాలు 40, మత్స్యశాఖ మార్కెటింగ్ సొసైటి 1, జిల్లా మత్స్యసహకార సంఘం 1 ఉన్నాయి. ఇందులో మొత్తం 13,894 మంది మత్స్యకారులు సభ్యత్వం పొందినవారు ఉన్నారు.

చేప పిల్లల పంపిణీకి అనువుగా చెరువులు, కుంటలు

జిల్లాలో చేప పిల్లల పంపిణీకి అనువైన చిన్న, పెద్ద చెరువులు, కుంటలు కలిపి 765 వరకు ఉన్నాయి. ఈ వానాకాలంలో భారీ వర్షాలు లేకపోవడంతో ఇప్పటి వరకు చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండలేవు. అయితే చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చే లోగా ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. సమయానికి టెండర్లు పూర్తయితే చెరువులు నిండగానే చేప పిల్లలను వదిలితే మంచి ఎదుగుదల ఉంటుంది. కానీ మూడు, నాలుగు సంవత్సరాలుగా టెండర్ల ప్రక్రియ సజావుగా సాగడం లేదు. తమకు కావాల్సిన వారికి టెండర్లు దక్కేలా చేయడం కోసం ఈ ప్రక్రియను ఒకటికి రెండు సార్లు రద్దు చేసిన ఘటనలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో టెండర్ల నిర్వహణ నుంచి పంపిణీ వరకు అవినీతి అక్రమాలు జరిగినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించినా వీటిని అరికట్టేలా చర్యలు తీసుకోవడంలో కొంత అలసత్వం చేస్తుంది. సమయానికి పకడ్బందీగా టెండర్లు నిర్వహించాల్సి ఉండగా ఈ అంశానికి సంబంధించి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో మత్స్యకారుల్లో ఆందోళన మొదలైంది. టెండర్ దాఖలు నుంచి బీడ్లు ఓపెన్, టెండర్ ఖరారు, క్షేత్రస్థాయి పరిశీలన ఇలా దాదాపు నెలరోజుల పాటు సమయం వీటికే సరిపోతుంది.

ఆర్థికంగా నష్టపోతున్న మత్స్యకారులు

చెరువుల్లోకి చేప పిల్లలను వదలడం ఆలస్యం కావడంతో ఎదుగుదల సరిగ్గా ఉండడం లేదు. గత వానకాలం సీజన్‌లో ఆగస్టు నెలలో చేప పిల్లలను వదలాల్సి ఉండగా అక్టోబరులో ప్రక్రియను ప్రారంభించారు. గత ఏడాది 1.38 కోట్ల చేపపిల్లలను 778 చెరువుల్లో వదిలేందుకు ప్రభుత్వం రూ.1.13 కోట్ల నిధులను విడుదల చేసి ప్రక్రియ చేపట్టారు. 738 చెరువులతో పాటు నిజాంసాగర్, పోచారం, కౌలాస్ ప్రాజెక్ట్‌లోనూ సంబంధిత శాఖాధికారులు చేప పిల్లలను వదిలారు. వీటికి గాను 3,630 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి వచ్చినట్లు సంబంధిత శాఖాధికారులు

(మిగతా 8వ పేజీలో)

వెల్లివిరిసిన రాఖీ శోభ

- జిల్లా వ్యాప్తంగా సందడిగా రక్షాబంధన్
- సోదరులకు రక్షలు కట్టిన అక్క చెల్లెమ్మలు
- సందడిగా ప్రయాణ ప్రాంగణాలు, మార్కెట్లు



పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాఖీ కడుతున్న దృశ్యం



హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి టౌన్/భిక్కనూరు/బాన్సువాడ టౌన్, ఆగస్టు 9: రాఖీ పర్వదినాన్ని జిల్లాలో ఘనంగా జరుపుకొన్నారు. ముహూర్తం దాటిపోకముందే తమ సోదరులకు రక్షలు కట్టాలని అక్క చెల్లెమ్మలు హడావిడిగా పుట్టిళ్లకు చేరుకున్నారు. అన్నాతమ్ముళ్లకు సంప్రదాయబద్ధంగా హారతులిచ్చి రాఖీలు కట్టారు. పండుగ పూట ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు సోదరులు కానుకలు ఇచ్చి సంతోషపరిచారు. వారికి రక్షగా ఉంటామని భరోసా ఇచ్చారు. పండుగ సందర్భంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు కిక్కిరిసి పోయాయి. రైళ్లు, బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలు రద్దీగా కనిపించాయి. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌కు వారి సోదరిమణులు బాలలక్ష్మీ, సుగుణ, ప్రమీల, విమల, శోభ హైదరాబాద్‌లోని తన నివాసంలో రాఖీ కట్టారు. రామేశ్వర్‌పల్లి గ్రామంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి ఆయన సోదరిమణులు రాఖీ కట్టారు. బాన్సువాడలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తన సోదరి దొడ్ల సత్యవతి రాఖీ కట్టారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మాజీ డీసీసీబీ చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పోచారం భాస్కర్‌రెడ్డికి తన సోదరి పోచారం అరుణ రాఖీ కట్టారు.



గంప గోవర్ధన్‌కు..



చంద్రకాంత్‌రెడ్డి

పండుగ పూట విషాదం

- సోదరితో రాఖీ కట్టించుకుని తిరిగి వస్తూ సోదరుడి మృతి
- కంటైనర్ వాహనాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం
- మరో వ్యక్తికి స్వల్ప గాయాలు
- నిజామాబాద్ జిల్లాలో ప్రమాదం



నిజామాబాద్ జిల్లా జగ్గారావు ఫారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయిబాబు (ఇన్‌సెట్‌లో) సాయిబాబు(ఫైల్)

నవీపేట, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగ రోజున విషాదం జరిగింది. తన సోదరితో రాఖీ కట్టించుకోవడానికి నిజామాబాద్ వెళ్లిన యువకుడు తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. నిర్మల్ జిల్లా బాసరకు చెందిన వర్గంటి సాయిబాబు అలియాస్ బబ్లూ(19) శనివారం రోజున రాఖీ పండుగను పురస్కరించుకుని నిజామాబాద్‌లోని గాజులపేట్‌లో ఉంటున్న తన అక్క ఇంటికి తన స్నేహితుడు అరవింద్‌తో కలిసి స్కూటీపై వెళ్లాడు. అక్కతో రాఖీ కట్టించుకుని తిరిగి తన స్నేహితుడితో కలిసి స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో నవీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగ్గారావు ఫారం సమీపంలో ముందుగా వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన స్కూటీ ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనం నడుపుతున్న సాయిబాబు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనం వెనుక కూర్చున్న అరవింద్‌కు స్వల్ప గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స కోసం నిజామాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. రాఖీ పండుగ రోజున తన సోదరితో రాఖీ కట్టించుకుని తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో సాయిబాబు మృతి చెందడం స్థానికులను కలిచివేసింది. సాయిబాబు బాసర సరస్వతి దేవి ఆలయం సమీపంలో ఉన్న ఒక దుకాణంలో పని చేసేవాడు. తండ్రి వ్యవసాయం చేస్తుండగా, తల్లి బీడీ కార్మికురాలు. సాయిబాబు మేనమామ బలగం రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కాగా పోలీసులు సాయిబాబు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



ధ్వంసమైన ద్విచక్ర వాహనం

గుజ్జుల్ డ్యాం షెటర్ నుంచి

వృథాగా వెళుతున్న నీరు



నీరు వృథాగా వెళ్తున్న దృశ్యం

గాంధారి, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలంలోని పెద్దగుజ్జుల్ తండాలో ఉన్న డ్యాం తూం యొక్క షెటర్ పగిలిపోవడంతో డ్యాంలోని వర్షం నీరు మొత్తం వృథాగా పోతోంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూం యొక్క షెటర్ లేకపోవడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి డ్యాంలోకి వచ్చిన నీరంతా వృథాగా పోతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. డ్యాం వద్ద ఇరిగేషన్ అధికారులు జేసీబీల సహాయంతో మరమ్మతులు నిర్వహిస్తున్నా నీరు ఆగడం లేదు. అధికారులు సకాలంలో స్పందించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని రైతులు ఆరోపిస్తున్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం



గాంధారిలో ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

బాన్సువాడ రూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకుని కొమురం భీం చిత్రపటానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణేష్, పోచయ్య, లింగం, రాజు, చిరంజీవి, సభ్యులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు గిరిజనులు ఐక్యంగా పోరాడాలి

గాంధారి: తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గాంధారిలో జెండాను ఆవిష్కరించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని, మన హక్కుల కోసం గిరిజనులు ఏకమై ఐక్యంగా తెలంగాణ వ్యాప్తంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం నాయక్, బలరాంనాయక్, శంకర్ నాయక్, సంతోష్ నాయక్, వసంత్ నాయక్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని మెంగారం, మోతెతో పాటు పలు గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం అధ్యక్షుడు పుట్ట దత్తు జెండా ఎగురవేశారు. సంఘం ధ్వర్యంలో ఆదివాసీ వీరులు కొమురం భీమ్, రాంజీ గోండు, భారత మహా నాయకుడు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలసాయిలు, కొత్తపల్లి రాములు ఉన్నారు.

మహిళలతో నిండిపోయిన ఆర్టీసీ బస్సులు

- రాఖీ పండుగకు ఊర్లకు బయలుదేరిన మహిళలు



బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

కామారెడ్డి రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ మహిళలతో కిక్కిరిసిపోయింది. ఇతర ఊర్ల నుంచి కామారెడ్డి, కామారెడ్డి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వా రు అత్యధికంగా రావడంతో బస్టాండ్ అంతా జనసందోహంగా మారింది. గంట పాటు మోస్తరు వర్షం కురవడంతో ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలకు వెళ్లే వారు సైతం బస్సులోనే ప్రయాణించేందుకు మొగ్గు చూపారు. అయితే బస్టాండ్ ఇన్, ఔట్ రూట్లలో సంవత్సరాల తరబడి వర్షపు నీరు మడుగులు కడుతున్నా ఆర్టీసీ సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. కాగా ఆర్టీసీ మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తే బాగుండేదని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తపరిచారు.

నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



జాన్కంపేట్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న డీఈ

వేల్పూర్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి):వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ ద్వారా కరెంట్ సరఫరాను ట్రాన్స్‌కో డీఈ రమేష్ శనివారం ప్రారంభించారు. గతకొన్ని సంవత్సరాలుగా ఈప్రాంతంలో కరెంట్ సరఫరాలో లోవోల్టేజీ ఉన్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులకు తెలియజేశారు. దీంతో అధికారులు నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను మంజూరు చేసి కరెంట్ సరఫరాను ప్రారంభించడం వల్లలోవోల్టేజ్ సమస్య తీరిందనిస్థానిక గ్రామస్థులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈయశ్వంత్‌రావు, ఏడీఈ వినోద్, ఎస్ఎల్ఐ గోపాల స్వామి, ఎల్ఐ రాజలింగం, వీడీసీ సభ్యులు, ట్రాన్స్‌కో సిబ్బంది, కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఉచిత వైద్యం అందించాలి



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

ఆర్మూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరికి ఉచిత వైద్యం, విద్య అందించాలని ఆర్మూర్ డివిజన్ సీపీఐఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి దేవరాం, జిల్లా నాయకులు ఎం. ముత్తెన్న అన్నారు. శనివారం ఆర్మూర్‌లోని కుమార్ నారాయణ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజలందరికి విద్య, వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఆర్మూర్ కుమార్ నారాయణ భవన్‌లో జరిగనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకంలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెబుతున్నారే తప్ప ప్రైవేట్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోవడంతో పేదప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలు అందడం లేదని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రైవేట్ బడులకు పంపించే పద్ధతులను మార్చుకోవాలన్నారు. ఇలాంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వైద్య శాలలను బలో పేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మండల సంయుక్త కార్యదర్శి బి. కిషన్, నాయకులు అరవింద్, రవి, నరేష్, నికిల్, వెంకట్, నజీర్ పాల్గొన్నారు.

క్రైం సమాచారం

దొంగసొత్తును కొనుగోలు చేసిన ఇద్దరి అరెస్టు

కామారెడ్డిటౌన్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): దొంగసొత్తును కొనుగోలు చేసిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జాతీయ రహదారుల పై దోపిడిలు, ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన పార్థిగ్యాంగ్‌లో ప్రధాన నిందితుడు భాస్కర్ బాపురావుచవాన్ వద్ద మహారాష్ట్రకు చెందిన బీరదర్ అబిషేక్, ఇర్ఫాన్‌నూర్‌ఖాన్‌లు బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారని తెలిపారు. దొంగ సొత్తు అని తెలిసి కూడా కొనుగోలు చేసినందున వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. వారి వద్ద నుంచి 8 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎట్టి పరిస్థితిలోను దొంగసొత్తును కొనుగోలు చేయరాదని, ఎవరైన ఇలాంటి సొత్తు తీసుకువస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

» ఏడుగురు అరెస్టు » రూ. 4100 స్వాధీనం

బోధన్,ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలం బండారుపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. శనివారం బండారుపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకుని 4100స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఎవరైనా పేకాట ఆడిన, నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట సమాచారం అందించిన వారి ఫోన్ నెంబర్ గోప్యంగా ఉంచబడుతుందని, పేకాట నిర్మూలనకు ప్రజలు సమాచారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

విద్యుదాఘాతంతో రెండు మేకలు మృతి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని అడవి లింగాల గ్రామ పరిధిలో గల ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర శనివారం విద్యుదాఘాతంతో రెండు మేకలు మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామం సమీపంలో ఉండి గ్రామానికి సరఫరా అయ్యే బోరుబావి సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు తక్కువగా ఉండటంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. అడవి లింగాల గ్రామానికి చెందిన మహమ్మద్ సలీంకు చెందిన రెండు మేకలు మృతి చెందడంతో సుమారు రూ.60వేల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ట్రాన్స్‌పార్మర్ ఎత్తు పెంచి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్ అధికారులు చూడాలని, తనకు నష్టప రిహారం చెల్లించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోధన్/సాలూర,ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): సాలూర మండలంలోని హున్స గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఒక ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇసుక నడిపించాలన్నారు. లేనియెడల ట్రాక్టర్ యాజమానులపై చర్యలు తప్పవన్నారు.

ముప్కాల్ మండలానికి నిధులు మంజూరు

ముప్కాల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని వెంచిర్యాల్, నాగంపేట్ గ్రామాలకు రూ. 8 లక్షల 50వేలు ఎంపీ నిధులు మంజూరు అయ్యాయని ముప్కాల్ మండల బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్‌రెడ్డి శనివారం తెలిపారు. నాగంపేట్‌లోని ఆదివాసి నాయకపోడు సంఘ భవనానికి రూ. 4 లక్షల 50వేలు, వెంచిర్యాల్ గ్రామంలోని బంగారు వెంటకేశ్వర స్వామి మందిరానికి రూ. 4 లక్షలు మంజూరయ్యాయి.

రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

కోటగిరి,ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పోతంగల్ మండలాల్లో రైతు బీమా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు రాజు, నిశిత పేర్కొన్నారు. రైతుబీమా కోసం రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారంతో జత చేసి సంబంధిత క్లస్టర్‌ల రైతువేదికలో ఇవ్వాలని కోరారు. ఈ నెల 12వ తేది వరకు దరఖాస్తులను అందించాలని సూచించారు.

మండలాల్లో ఘనంగా రక్షాబంధన్



కోటగిరిలో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్క



రాఖీలు కడుతున్న అక్కాచెల్లెళ్లు



ర్యాలీగా వెళ్తున్న సంఘ సభ్యులు

కోటగిరి/ముప్కాల్/జక్రాన్‌పల్లి /భీమ్‌గల్ /కమ్మర్‌పల్లి/బోధన్/సాలూర/మాక్లూర్ /మోర్తాడ్/డిచ్‌పల్లి, మోపాల్/రామారెడ్డి ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):ముప్కాల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలనుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలంలోని బ్రాహ్మణపల్లిలో శనివారం మార్కం డేయ ఆలయంలో పద్మశాలి సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.రాఖీ పండుగ పురస్కరించుకుని ఆర్మూర్ ఆర్టీసీ డిపోఆధ్వర్యంలో ఆయా రూట్లలో బస్సుల ట్రిప్పులను పెంచారు. కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య పలువురు విత్రులకు రాఖీలుకట్టి శుభాకాం క్షలు. మోర్తాడ్ మండల కేంద్రంలో పద్మశాలిసంఘ భవనంలో రాఖీ పండుగ పురస్కరిం చుకుని యజ్ఞన్ని నిర్వహించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ ప్రతినిధులు రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని శనివారం కాశీవిశ్వనాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పద్మశాలి సంఘ ప్రతినిధులకు వంశవృక్ష చిత్రపటాలను అందజేశారు. మిటపట్టపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు ఘ న్పూర్ గ్రామంలో పద్మశాలి సం ఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా రాఖీ పండుగను నిర్వహించారు.మెంట్రాజ్‌పల్లిలో రక్షాబంధన్ పండుగను ప్రజ లు ఘనంగా నిర్వహించుకున్నారు. మోపాల్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారంరాఖీ పండుగను మ హిళలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మంచి ప్ప, మోపాల్, ముదక్‌పల్లి, సిర్పూర్, న్యాల్‌కల్, రాణాకుర్దు, బోర్గాం (పి),కులాస్‌పూర్,కంజర్, నర్సింగ్‌పల్లి, బాడ్సి, చిన్నాపూర్, మాధవనగర్, అమ్రాబాద్, బైరాపూర్, ఎల్లమ్మకుంట, కాల్పోల్‌లో పండుగను ఘనంగా జరుపుకున్నా రు. నిజామాబాద్ రూరల్ మండలంలోని గూపన్‌పల్లి, కేశాపూర్, కాలూర్, ఖానాపూర్, గుండారం, సారంగపూర్, తిర్మన్‌పల్లి, పాల్దా, ఆకుల కొండూర్, మల్కాపూర్, తదితరగ్రామాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రామారెడ్డి మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, అన్నారం, ఇసన్నపల్లి, గొల్లపల్లి, గిద్ద, ఉప్పల్వాయి, తదిత ర గ్రామాల్లో, తండాల్లో శనివారం ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్న చెల్లి - అన్న తమ్ముడు బంధంలో ఏళ్లు గడిచినా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లావణ్య, ప్రజాప్రతి నిధులు, అధి కారులు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం

● జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు



కొమురం భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న విఠల్‌రావు



మాట్లాడుతున్న గంగాధర్

ఆర్మూర్/డొంకేశ్వర్/మాక్లూర్/మెండోర/ముప్కాల్ నవీపేట/డిచ్‌పల్లి,ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): నిజాం నిరంకుశ పా లనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు కొమురం భీం అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు అన్నారు. ఆర్మూర్ మండలం అమ్దాపూర్‌లో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించు కొని కొమురం భీం విగ్రహాన్ని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాయన్నతో కలిసి దాదన్నగారి విఠల్‌రావు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ లకు అండగా నిలిచి నిజాం పాలకులపై పోరాటం చేసిన కొమురం భీం ఆదివాసీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నా రు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాం చం దర్, గౌరవ అధ్యక్షుడు బండారి బోజన్న, ఉపాధ్యక్షుడు అంజయ్య, గంగనర్సయ్య, అన్నం సాయిలు, శ్రీనివాస్, అశోక్,నాయకపోడు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. డొంకేశ్వర్ మండలంలోని చిన్నయానం,సిర్పూర్, అన్నారం,నడ్కుడ, గాదెపల్లి, కోమన్‌పల్లి,మారంపల్లి గ్రామాలలో ఆదివాసి నాయక పోడు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. మండలంలోని మదన్‌పల్లి తండాలో శనివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రపంచఆదివాసి పోరాట దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదివా సీలను అడువుల నుంచి వెళ్లగొట్టే కుట్రలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముప్కాల్, బాల్కొండ మండలాలలో ఆదివాసీ దినోత్స వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఆదివా సుల హక్కుల కోరకు పోరాడి ఉద్యమకారుడు కొమరం భీం చిత్రపటానికి పూలమాల వేసి ఆదివాసి జెండాను ఆవి ష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ఆదివాసి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఐక్యరాజ్య సమితి ప్రతీ సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవాలని తీర్మానించారని అన్నారు.మెండోర మండలంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడు కలను నాయకపోడు కులస్థులు ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండల కేంద్రం లో నాయకపోడు సంఘ భవనం వద్ద జెండాను సంఘ సభ్యులు ఆవిష్కరించారు. మక్లూర్ మండలంలోని మద్దెపల్లిలో శనివారం ప్రపంచ ఆదివాసం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



మెండోరలో..

రేషన్ కార్డుల అందజేత



అర్హులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామారెడ్డి,ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ విజయవంతమైందని కాంగ్రెస్ రామారెడ్డి మండల నాయకుడు ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేతృత్వంలో అర్హులకు నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అర్హులకు పలు సలహాలు, సూచనలు, పద్ధతులను అందజేశారు.ఈకార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మెన్ అమ్ముల పశుపతి,ఏఎంసి డైరెక్టర్ ఎండి.రావుఫ్,గొల్లపల్లి లక్ష్మాగౌడ్, రంగురవిందర్ గౌడ్, నర్సింగ్ రావు,మహిళ నేతలు, నాయకులు, నాయకులు నామాల రవి, బండి ప్రవీణ్, సాయిలు, జెసిబి లక్కాకుల శేఖర్, కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

● రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్



కేజీబీవీలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

రామారెడ్డి,ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ సురేష్ పేర్కొన్నారు. రామారెడ్డి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ హాస్టల్‌లో విద్యార్థిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో నాణ్యమైన భోజనాన్ని చేయాలని ఇలాంటి ఇబ్బందులకు గురికావద్దనిపలు సలహాలు,సూచ నలు,పద్ధతులను అందజేశారు. అంతకుముం దు హాస్టల్‌లోని వంటరూమ్,స్టాక్‌రూమ్‌ల ను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వనిత, ఆరోగ్య సూపర్ వైజర్ జ్యోతి, ఎఎన్ఎంరజిత, ఆశ కార్యకర్త కాసర్ల ప్రమీల, ఉపాధ్యా యులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



జెండాను ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



పోతంగల్‌లో ..



మోర్తాడ్‌లో..

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ఏర్గట్ల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేం ద్రంలో యవజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దానం గంగమో హన్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయ కులు మండలంలోని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులకుఅందేలా చేయడంలో కీలక పాత్ర ఉందన్నారు. రాష్ట్రంలో జనాభా ప్రకారం 47 శాతం ఉన్న బీసిలకు విద్య ఉద్యోగాల్లో, రాజకీయంగా 40 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో తీర్మాణం చేసిన ప్పటికి కేంద్రంలో పార్లమెంట్‌లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి షెడ్యూల్ 9లో చేర్చాలని యువజన కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జుంగల గణేస్, దండెవోయిన సాయికుమార్, బద్ధం జితేందర్ రెడ్డి, సురేష్ యాదవ్, తరాత అనిల్, ముణి మానిక్యం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: బాల్కొండ మండల కేంద్రంలో యూత్ కాం గ్రెస్ దినోత్సవాన్ని బాల్కొండ మండల యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొాటు అరవింద్ జెండాను ఆవి ష్కరించారు.ఈకార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షుడు సంజీవ్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్‌ఖాన్,జావీద్, తేజ, సన్నియాదవ్, గంగాధర్, సంతోష్, తదిత రులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు పోలి వెంకటేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సడాక్ వినోద్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి రాకేష్, అభినవ్, శివ, నవనీత్, లక్ష్మణ్, నరేదర్, గంగరాజు, సన్ని, సుమన్, వినోద్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్:యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ వద్ద యువజన కాంగ్రెస్ పతాకాన్ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్వాల మనోజ్, మోర్తాడ్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అర్గుల రమేష్‌లు పతాకాన్ని ఆవిష్కరించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మోరా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మండల నరేష్, శెట్‌పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, దొన్కల్ మల్లికార్జున్, అరుణ్, సుంకెట్, గ్రామ అధ్యక్షుడు ప్రణయ్, పాలెం అధ్యక్షుడు హరీష్, అవినాష్, తిమ్మాపూర్ అధ్యక్షులు సాయికుమార్, వడ్యాట్ నాగం సాయి కుమార్, సుమన్, దోన్‌పాల్ గ్రామ అధ్యక్షులు సాయి, తరుణ్, ఏఎంసీ డైరెక్టర్ నవీద్, మహిపాల్, సాయన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి: పోతంగల్ మండల కేంద్రంలో శనివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నుముకలాంటిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్‌పాషా, కొట్టం మనోహర్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, సాయిలు, నబీ, రాజు, గణేష్, లింగయ్య, సుభాష్ పాల్గొన్నారు.

త్వరలో ముప్కాల్ కేజీబీవీ ప్రారంభం



కేజీబీవీ నూతన భవనం

ముప్కాల్,ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ముప్కాల్ మండల కేంద్రంలోని నిర్మించిన కేజీబీవీ నూతన భవనం సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వినోద తెలిపారు. 2021 నుంచి గత నాలుగేళ్లుగా భవన నిర్మాణం కొనసాగుతూ ఎట్టకేలకు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు నాలుగు తరగతి గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయాన్ని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎట్టకేలకు భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ఏన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు నూతన భవనం పూర్తి కావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 9:(ఆంధ్రజ్యోతి)ఉచిత విద్యా వైద్యంపై నేడుఆర్మూర్‌లోని కుమార్ నాయణ భవనంలో నిర్వహింపబడే రౌండ్ టెబుల్ సమావేశంను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు సారా సురేష్, అన్నారు. అశోక్, సత్తెమ్మ, కిషన్ అన్నారు శనివారం కమ్మర్‌పల్లి పార్టీ కార్యాలయంలో మాట్లాడతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో కేటాయింపులోవిద్యావైద్యరంగాలనునిర్లక్ష్యంచేస్తువిదేశీపెట్టుబడుదారు లకు పెద్దపీటవేస్తున్నాయనిఆరోపించారు.ఇందు కు వ్యతిరేకంగా ఐక్యఆందోళన కార్యక్రమాలు చేపట్టే నిమిత్తం సీపీఐఎంఎల్‌మాస్‌లైన్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లుతెలిపారు.ఈసమావేశాన్ని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు.ఈసమావే శంలో నాయకులు అశోక్‌సత్తెమ్మ, కిషన్ అన్నారు.

ఎంఐఎం పార్టీలో భారీ చేరికలు



పార్టీలో చేరిన యువకులు

బోధన్,ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): బోధన్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ, కార్యదర్శి హైమద్ బిన్ మొసిన్‌ల సమక్షంలో శనివారం సాలూర మండలంలోని పత్తేపూర్ గ్రామానికి చెందిన సుమారు 50మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ వీడి ఎంఐఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మీర్ ఇలియాజ్ అలీ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై యువత అధిక సంఖ్యలో ఎంఐఎం పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామ, పట్టణ కార్యకర్తల సమస్యలతో పాటు పార్టీకి చెందిన కార్యకర్తల సమస్యల పరిష్కారానికి పార్టీ వెన్నంటే కృషి చేస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌కే హైమద్, సమీర్, ఇంతియాజ్, షఫీ, సోహెబ్, నసీర్, జలీల్, జహర్, కైసర్‌లతో పాటు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

11న నందిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

నందిపేట ,ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలి టెక్నిక్ పాఠశాలలో ఈ నెల 11న స్పాట్ అడ్మి షన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజ్‌కు మార్ తెలిపారు. డిప్లోమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లో మిగిలిన సీట్లను భర్తీ చేస్తామని పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యా ర్థులు, ఒరిజనల్ టీసీ, మూడు ఫోటోలు, రెండు సెట్స్ ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని చెప్పారు. అడ్మిషన్లు పొందిన వెంటనే విద్యా ర్థులు రూ. 6వేల 180 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ పేర్కొన్నారు.

కోటగిరిలో భారీ వర్షం



షాపుల్లో చేరిన వర్షపు నీరు

కోటగిరి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఓ మోస్తరు భారీ వర్షం కురిసింది., భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పాత బస్టాండ్ ప్రాంగణంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికి కాలువలు పూడికతో పేరుకుపోయాయి. వరదనీరు మురికి కాలువల్లోకి వెళ్లే అవకాశం లేకపోవడంతో స్వీట్ షాప్, మొబైల్ షాప్, కిరాణ షాపుల్లోకి వరదనీరు వచ్చి చేరింది. దీంతో షాప్‌ల నిర్వాహకులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. మురికి కాలువల్లో పూడికను తొలగించాలని పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని షాప్ యాజమానులు వాపోయారు. వర్షం నీరు షాపుల్లోకి చేరి విలువైన వస్తువులన్నీ తడిసి పోయ్యాయని వాపోయారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్



పిట్లంలో ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్‌కు రాఖీ కడుతున్న మహిళలు

పిట్లం ఆగస్టు 9 (ఆంధ్ర జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కో టి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనె లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావ్ తెలిపారు. శనివారం వ్యవ సాయమార్కెట్ కమిటి కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గ ఆడబిడ్డలతో కలిసి రాఖీ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే తోటలక్ష్మికాంతారావ్. రాఖీ పండగ సందర్భంగా ఎమ్మెల్యేకు మహిళా సంఘాలు, అంగన్‌వాడి టీచర్లు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఖీలు కట్టిన అక్కా చెల్లెల్లతో పాటు నియోజకవర్గ ఆడబిడ్డలందరిక రక్షా బందన్ శుభాకాంక్షలు తెలి పారు. ఎమ్మెల్యే మహిళలు రాఖీ కట్టిన సందర్భంగా మాట్లాడుతూ నెను కుడ మీ సోదరడిగా మీఅన్నగా, మీ తమ్ముడిగా మీ వెన్నంటి ఉండి జుక్కల్ అభివృద్ధిలో మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానన్నారు.మాఅక్క చెల్లెల్ల ఆశ్వీర్వాదం నాపై ఎప్పటికి ఇలాగే ఉండాలని కోరుతూ మరో సారి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో గ్రామాల వారిగా సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.నాయకులు గ్రామాల సమస్య లు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చెస్తానని, ఎల్ల వెలలా కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మండ్లు, ఏఎంసీ వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, నాయకులు రాంరెడ్డి, మొహన్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, అశోక్, ఇమ్మురోజ్, చంద్రశేఖర్, సాయిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, బలరాంరెడ్డి, మోయిన్, రామకృష్ణ, శ్రీరాములు, సాయి, గంగరాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గోన్నారు.

ఆర్యసమాజ్ గోశాలలో యజ్ఞ మహోత్సవం

బోధన్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): బోధన పట్టణంలోని ఆర్య సమాజ్‌లో శనివారం శ్రావణ ఉపకర్మ రక్షాబంధనం, ఓం గజారోహణం, యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూరు పండిత ప్ర వీణ్ కుమార్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు యజ్ఞ మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, హిందుత్వ ఐక్యత గురించి అవగాహన కల్పించారు.



గోశాలలో యజ్ఞం చేస్తున్న దృశ్యం



బాలమ్మవాగు దాటడానికి ఇబ్బంది పడుతున్న వాహనదారులు



గత ఏడాది బాలమ్మ వాగును పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బాలమ్మ వాగు బాగయ్యేదెన్నడో?

- వాహనాల రాకపోకలకు అంతరాయం
- ఏళ్లు గడుస్తున్నా మారని తీరు
- పొంగిపొర్లుతున్న బాలమ్మ వాగు

ఎడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ ప్రాంతాల ను కలుపుతూ ఎడపల్లి మండలంలోని కు ర్నాపల్లి, ముత్తకుంట గ్రామ శివారులో ఉన్న బాలమ్మవాగు గతరాత్రి కురిసిన వర్షానికి పొంగి పొర్లుతోంది. గత కొన్నేళ్లుగా ఈ వాగు దుస్థితి నేటికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. మనిషి మునిగే లోతులో ఈ వాగు వర్షపు వరద నీరుతో పారుతూనే ఉంది. గతంలో బాన్సువాడ, బోధన్ ప్రధాన రహదారిని కలుపుతూ సుమారు 15 కోట్ల రూపాయలతో మోస్రా నుంచి జానకంపేట వరకు కుర్నాపల్లి, ఠానాకలాన్ గ్రామాల మీదుగా రోడ్డు విస్తరణ, ఆధునీకరణ పనులు చేపట్టినా, ఈ బాలమ్మ వాగు వద్ద వంతెన నూతన నిర్మాణానికి నోచుకోలేదు. దీంతో ఈ రోడ్డులో రాకపోకలు కొనసాగించే వాహనాదారుల తిప్పలు వర్ణనాతీతం.

● కొద్దిపాటి వర్షానికే రాకపోకలు బంద్

మోస్రా మండలం బాన్సువాడ ప్రధాన రహదారి నుంచి ఎడపల్లి మండలం జానకంపేట వరకు వివిధ వ్యాపారస్థులు తమ వాహనాలతో రాకపోకలు జరిపే వాహన దారులకు కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు ఈ బాలమ్మవాగు వద్ద చుక్కలు కనిపిస్తున్నాయి. లారీలు మినహా మరే లాంటి వాహనాలు ఈ వంతెన దాటే పరిస్థితి లేదు. దీంతో ఈ రోడ్డు గుండా రాకపోకలు నిలిచిపోతున్నాయి.

● అభివృద్ధి కాక పోవడానికి అసలు కారణం ఇదేనా ?

నిజామాబాద్ మండలం, మోస్రా మండలం, ఎడపల్లి మండలం గల మూడు మండలాల సరిహద్దుల్లో ఉన్న ఈ బాలమ్మ వాగు నాటి నుంచి నేటి వరకు అభివృద్ధికి నోచుకోవడం లేదు. తమకు రాదంటే తమ పరిధి కాదని, సంబంధిత శాఖ అధికారులు చేతులు లేపేస్తున్నారు. దీంతో ఈవాగు వద్ద ప్రమాదకరమైన గుంతలు ఏర్పడి, కంకర తేలి ఇటువైపు నుంచి అటువైపు దాటడమే వాహనదారులకు కష్టంగా మారింది. రాత్రి వేళల్లో ఇప్పటి వరకు ఎన్నో ప్రమాదాలు జరిగి, ప్రాణనష్టాలు కూడా ఈ బాలమ్మవాగు వద్ద చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి సంబందిత శాఖ అధికారులు ఇటువైపు పట్టించుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానిక గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

● నూతన వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం..

రామ్మోహన్ ఆర్అండ్‌బీ డీఈఈ

బాలమ్మవాగు వంతెన నిర్మాణం గురించి ఆర్అండ్‌బీ డీఈఈ రామ్మోహన్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా, బాలమ్మ వాగుపై లోలెవల్ వంతెన ఉండడంతో చిన్నపాటి వర్షానికే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుంతలు ఏర్పడడం, కంకర తేలడంతో వాటిని తాత్కాలికంగా పూడ్చుతున్నాం. గత సంవత్సరం వానాకాలంలో బాలమ్మవాగును సందర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన వంతెనకు ప్రతిపాదనలు పంపాం. నిధులు ఇంకా మంజూరు కాలేదు. నిధులు మంజూరు అయిన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లను పిలిచి బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామని వివరించారు.

బడా భీమ్‌గల్ గ్రామంలో భారీగా అక్రమ ఇసుక డంప్‌లు

- బిల్లులు ముసుగులో అక్రమ ఇసుక రవాణా
- రాత్రి వేళ లారీలో, టిప్పర్‌లలో ఇసుక తరలింపు



అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులు

భీమ్‌గల్ రూరల్, ఆగస్టు 9 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామంలోని కప్పల వాగు నుంచి విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక రవా ణా జరుగుతుంది. ప్రతి బుధవారం, శుక్రవారం నాడు అక్కడ ఇసుక పాయింట్‌ను రెవన్యూ అధికారులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు సార్లు ఇసుక పాయింట్‌ను ఇస్తున్నారు. వే బిల్లులు యాభై ఉంటే అక్కడ ఉన్న రెవెన్యూ అధికారిని మచ్చిక చేసుకుని మూడు వందల నుండి నాలుగు వందల ట్రిప్పుల ఇసుకను అక్రమంగా డంప్ చేస్తారు. ఇసుక మాఫియా వే బిల్లుల ముసుగులో విచ్చల విడిగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ గ్రామ శివారులో ఇసుకను డప్ చేసి అర్ధరాత్రి లారీల్లో, టిప్పర్లలో ఇసుకను ఆర్మూర్, నిజామాబాద్ కు తరలిస్తూ కోట్ల రూపాయలు పంసాదిస్తున్నారు. ఇదంతా రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అని పలువురు గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్కడక్కడా సుమారు వంద ట్రిప్పుల ఇసుక డంప్‌లు ఉన్నాయి. ఈ అక్రమ ఇసుక రవానా కు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని, వారికి కూడా నెలనెలా మాముళ్ల ముడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఇసుక డంప్‌లను సీజ్ చేసి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



వంటశాల శిలాఫలాకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఉచిత విద్యను అందించడం అభినందనీయం

- కమ్మ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలి
- మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు

బోధన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బోధన్‌లోని కమ్మ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం అభినందనీయమని మాజీ మంత్రి మండవ వెంటేశ్వర్ రావు అన్నారు. కమ్మ సామాజిక వర్గం వారు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. శనివారం కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వంట శాలను ఆయన సతీసమేతంగా కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మ సంఘం అధ్యక్షులు పల్లెంపాటి శివన్నారాయణ అధ్యక్షతన కాకతీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమ్మ సామాజిక వర్గంలో నిరుపేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడంతో పాటు ఉచిత విద్య అందించడం అభినందనీయమన్నారు. కమ్మ సంఘం అభివృద్ధికి కావాల్సిన అవసరాలను గుర్తించి తోడ్పాటు అందిస్తామన్నారు. మండవ వెంకటేశ్వర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీస్సులు పొందారు. ఆయన జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీమంత్రి మండవ నళిని వెంకటేశ్వర్ రావు అందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు హస్టల్ సదుపాయాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఇలాంటి కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందించడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ట్రస్టు ద్వారా సామాజిక ఉపయోగాల కార్యక్రమాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సూచించారు. కమ్మ సంఘం ప్రతినిధులు సామాజికంగా, ఆర్థికంగా మరింత సేవలందించడంలో తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. కాకతీయ ట్రస్టు, కమ్మ సంఘం ఏర్పాటు ఎంతో సంతోషదాయకమన్నారు. 4వేల మందికి భోజనాలు ఏర్పాటు చేయడానికి వంటశాల నూతనంగా నిర్మించడంతో కమ్మకులస్థుల ప్రతినిధులతో కలిసి వంటశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండవ నళిని, ఉపాధ్యక్షులు రంగారావు, హరినాథ్ బాబు, శ్రీధర్, ఆదినారాయణ, బ్యాంక్ సుబ్బారావు, సునీల్ కుమార్ చౌదరి, కమ్మ సంఘం ప్రతినిధులు, కులస్థులు, మహిళ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కమ్మ సంఘం ప్రాంగణంలో వంటశాలను ప్రారంభిస్తున్న మండవ నళిని

గోవింద నామ స్మరణతో సకల శుభాలు

● వెంకటేశ్వర ఆలయంలో మాస కల్యాణం



వేంకటేశ్వర ఆలయంలో మాస కల్యాణం దృశ్యం

బోధన్,ఆగస్టు9(ఆంధ్రజ్యోతి): ప్రతీ రోజు గోవిందా నామ స్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు కలకుంట్ల శ్రీధరచార్యులు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో మాస కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వక్‌సేనుని ఆరాధన, సుదర్శనుడి పూజ, శ్రీవారి కంకణధారణ అనంతరం కల్యాణ మహోత్సవం, మంగళ్యపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గణేష్ పాండేలతో పాటు కల్యాణ మహోత్సవంలో దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు గోవిందా నామ స్మరణ చేస్తే సకల శుభాలు కలుగుతాయని, దోషాలు తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తొర్లికొండలో భక్తిశ్రద్ధలతో స్వామివారి పల్లకి సేవా



స్వామి వారికి పూజలు చేస్తున్న భక్తులు

జక్రాన్‌పల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తొర్లికొండ గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచే భక్తులు, గ్రామస్థులు కొండపైకి చేరుకున్నారు. అనంతరం స్వామివారి పల్లకిని కొండపై చుట్టు ప్రదక్షణలు చేయించారు. ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సంజీవ్ గౌడ్, బ్రాహ్మణ్‌పల్లి సొసైటీ చైర్మన్ కాటిపల్లి నర్సారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, విడిసి సభ్యులు పాల్గొన్నారు.

దారిన పడినట్టే..

- చురుగ్గా జాతీయ రహదారి నిర్మాణ పనులు
- డిసెంబరు చివరి నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యం



మిట్టాపూర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పనులు జరుగుతున్న దృశ్యం



మిట్టాపూర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వేసిన రోడ్డు



యంచ గోదావరి వద్ద నూతనంగా నిర్మించిన రోడ్డు బ్రిడ్జి

నవీపేట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని బోధన్ నుంచి నిర్మల్ జిల్లా భైంసా వర కు చేపట్టిన 161 బీబీ రెండో ఫేజ్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సంగారెడ్డి నుంచి మహారాష్ట్రలోని అకోల వరకు ఉన్న 161 జాతీయ రహదారిని కలుపుతూ కామారెడ్డి జిల్లా మద్నూర్ నుంచి బోధన్ వరకు 161 మొదటి ఫేజ్ పనులు చేపట్టగా బోధన్ నుంచి నిర్మల్ జిల్లా భైంసా వర కు రెండోఫేజ్ పనులను రెండున్నర సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిం ది. దీనిలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో సుమారు రూ.380 కోట్ల వ్యయంతో బోధన్ నుంచి భైంసా వరకు 56.4కిలో మీటర్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అలాగే మండలంలోని మి ట్టాపూర్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. యంచ, బాసర మధ్యగల గోదావరి నదిపై 12.5మీటర్ల వెడల్పుతో 463మీటర్ల పొడవైనా రోడ్డు బ్రిడ్జిని చేపట్టగా ప్రస్తు తం పనులు 90శాతం వరకు పూర్తయ్యాయి. గోదావరి నదిపై 11పిల్లర్లపై బ్రిడ్జిని నిర్మించా రు. బోధన్, ఆచన్‌పల్లి, పెగడాపల్లి, సాటాపూర్, తాడ్‌బిలోలి, ఫకీరాబాద్, యంచ, బాసర, బిద్రెల్లి, తారోడ, దేగాం గ్రామాల మీదుగా భైంసాకు ఈ జాతీయ రహదారి పనులు చేపట్టా రు. మొదట ఈ పనులు గత మార్చిలోగా పూర్తి కావాల్సి ఉండగా వచ్చే డిసెంబర్ వరకు పనులను పొడగించారు.

● వచ్చే డిసెంబర్‌లోగా పనులను పూర్తి చేస్తాం

ప్రసాద్, సీనియర్ స్ట్రక్చర్ ఇంజనీరింగ్

బోధన్ నుంచి భైంసా వరకు చేపట్టిన 161బీబీ రెండవ ఫేజ్ జాతీయ రహదారి పనులను వచ్చే డిసెంబరులోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం జాతీయ రహదారి నిర్మాణ పనులు 90శాతం వరకు పూర్తయ్యాయి. గోదావరి బ్రిడ్జి, మిట్టాపూర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు 90శాతం వరకు పూర్తయ్యాయి. మిగత 10 శాతం పనులను త్వరలో పూర్తి చేయడానికి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి.

మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

దోమకొండ, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలంలోని మార్కండేయ ఆలయంలో శనివారం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు డోలు వాయిద్యాల నడుమ స్థానిక కుడి చెరువు నుండి నీటిని తీసుకుని వచ్చి స్వామి వారికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: మండలకేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం జంధ్యాల పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి సాముహిక జంధ్యాలను ధరించారు. అనంతరం గత పదవ తర గతిలో మంచి మార్కులు సాధించిన పద్మశాలీ విద్యార్థులకు బహుమతు లను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కుర్రి రాజయ్య, లింబాద్రి, కృష్ణమూర్తి, శ్రీరాం రాజు, శ్రీనివాస్, కుర్రి నవీన్ కుమార్, జోర్రిగల జీవన్, లక్ష్మయ్య, గంగయ్య, సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయంలో...

పాల్వంచ: రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలకేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలీలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి గాయత్రి పూజ, యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్వంచ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు ఆనంద్, కూచని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఎంపీడీవో కార్యాలయం

- వర్షానికి తడిసిన గోడలు, ఎన్నికల సామగ్రి
- స్లాబ్ పెచ్చులు ఊడుతుండడంతో భయాందోళన
- పట్టించుకోని పాలకులు, అధికారులు



నిజాంసాగర్ ఎంపీడీవో కార్యాలయం ఇదే



పెచ్చులూడిపోతున్న పైకప్పు

నిజాంసాగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పదికాలాలపాటు ఉండా ల్సిన కార్యాలయ భవన సముదాయం మున్నాళ్లకే శిథిలావస్థకు చేరుకుంది. ఈ కార్యాలయం భవన సముదాయం స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. భవన సముదాయంలోని సమావేశ గది కిటికీలు తుప్పు పట్టాయి. మూత్రశాలలు, మరుగు దొడ్లు దుర్వాసన వెదజల్లుతున్నా పాలకులు, అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. నిజాం సాగ ర్ మండల కేంద్రంలో ఎంపీడీవో భవన సముదాయ నిర్మాణాన్ని 1999లో దాదాపు 19 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేసి 2004 లో అప్పటి పాలకులు కార్యాలయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ భవన నిర్మాణం పూర్తయి 26 ఏళ్లయింది. పాలక వర్గాలు కాల పరిమితి ముగించుకున్నారే తప్ప కార్యాలయాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజా అవసరాల కోసం కార్యాలయ నిర్మాణ దశలోని స్త్రీ, పురుషుల మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించిన నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవి అధ్వానంగా మారి దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదని సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. కార్యాలయ భవన సముదాయంలో సమావేశం గది కిటికీలు తుప్పు పట్టిన వాటి స్థానంలో కొత్త వాటిని బిగించాలని ఆలోచన విధులు నిర్వహిస్తున్న అధికా రులకు లేకపోవడం విశేషం. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా కా ర్యాలయం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు చెత్తా చెదారం నిండుకుపోయిన తొలగించాలని కనీస ఆలోచన లేకపోవడం విశేషం ఎంపీడీవో కార్యాలయంలో ఏడాదికాలంగా ఇన్‌చార్జి ఎంపీడీవోగా సూపరింటెండెంట్ విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయ నిర్వహణ అధ్వానంగా మారుతున్న పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యాలయ నిర్మాణం చేసి 26 ఏళ్ల గడిచి పోతున్నప్పటికీ అధికారులు కార్యాలయాన్ని ఉన్న నిర్మాణం పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపడంలో అధికార యంత్రాంగం విఫలమయ్యారు.

నిరుపయోగంగా హౌసింగ్ కార్యాలయం

అసంపూర్తిగా మిగిలిపోయిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం 2010-2011 హౌసింగ్ శాఖ మండలానికి ఒకటి చొప్పున హౌసింగ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. అప్పట్లో హౌసింగ్ కార్యాలయ భవన సముదాయాన్ని నిర్మాణం చేశారు. ఈ భవనంలో హౌసింగ్ ఏఈ వర్కింగ్ ఇన్స్పెక్టర్లు విధులు నిర్వహిస్తూ ప్రభుత్వం నిరుపేదలకు మంజూరు ఇచ్చిన ఇళ్లను పర్యవేక్షిస్తూ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించేవారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే హౌసింగ్ శాఖను ఎత్తివేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇంది రమ్మ పేరిట అర్హులైన వారికి చేస్తూ ఉన్నారు.



టీటీడీలో శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

కనులపండువగా శ్రీవారి కల్యాణం

బీర్కూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో శనివారం శ్రవణ నక్షత్రం సందర్భంగా లక్ష్మీగోదాదేవి సమేతంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మ కర్తలు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు శంభురెడ్డిలు కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవం జరిపించారు. వేద పండితుల మంత్రోచ్ఛరనల మధ్య శ్రీవారి కల్యాణం నిర్వహించగా భక్తులు చూసి తరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భోగవల్లి అప్పారావు, నర్సరాజు, హన్మంతరావు, ఉప్పలపాటి సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు నంద కిషోర్, అభిషేక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బాలమణికి చికిత్స అందిస్తున్న వైద్యులు

పేద వృద్ధురాలికి తక్కువ ఖర్చుతో శస్త్ర చికిత్స

కామారెడ్డి టౌన్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని షేర్‌గల్లీకి చెందిన బాలమణి అనే వృద్ధురాలు గత కొన్ని సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతోంది. ఇటీవల వ్యాధి ముదరడంతో ఆమె కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి అక్కడి నుంచి గాంధీ, ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లినా కాలును తొలగించేందుకు వెనుకడుగు వేశారు. దీంతో ఇతర ఆసుపత్రులకు వెళ్లగా లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో ఎవరు లేని ఆమె తీవ్ర మనస్థాపానికి గురై కామారెడ్డిలోని మ్యాట్రిక్స్ ఆసుపత్రికి వచ్చింది. అక్కడ వైద్యులు ఆమెను పరీక్షించడంతో పాటు లక్షల్లో ఖర్చు చేయలేననడంతో రూ.30వేలకే ఆమె కాలు తొలగించి ప్రాణపాయస్థితి నుంచి కాపాడారు. ప్రస్తుతం బాలమణి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుడు జాన్‌బాషా తెలిపారు.



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జండా ఎగురవేస్తున్న దృశ్యం

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ఎల్లారెడ్డి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ నాయక్ అధ్యక్షతన నిర్వహించి ఇండియన్ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేసి కాంగ్రెస్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాయకులు చాలా మంది రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన పదవుల్లో ఉన్నారని తెలిపారు. కష్టపడ్డ వారికి పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సంతోష్ నాయక్, గణేష్, శివాజీ, శ్రీరామ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, విద్యాసాగర్, నాగన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: దేశంలో పేద ప్రజలకు పాలన అందాలంటే కాంగ్రెస్ కే సాధ్యమని రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని రాష్ట్రకాంగ్రెస్ యువజన నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీనాయకులు జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లోకి బూత్‌స్థాయిలో తీసుకెళ్లాడానికి క్షేత్ర స్థాయిలో వెళ్లడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ముందు తరం ఎంతోమంది యువ నాయకులకు ఆదర్శంగా నిలవడంతో పాటు అచంచలమైన ధృడ సంకల్పంతో యూత్ కాంగ్రెస్‌ను పటిష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దర్పల్ గంగాధర్, సాయిని అశోక్, మాజీ సర్పంచ్ జీవన్, బిచ్కుంద మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు విఠల్‌రావు, మత్తహెర్ మసూద్, ఫయాజ్,అన్వర్, ఫరూక్, సుభాష్, జుబెర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

పద్మశాలీలు సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

• ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): పద్మశాలీలు ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన రాఖీ పండుగ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాఖీ పండుగ అనేది అన్నాచెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి గుడి నిర్మాణానికి ఎంతగానో కృషి చేశారని అదే స్ఫూర్తితో సంఘం అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ పండుగ పట్టణ అధ్యక్షుడు చాట్ల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి తుమ్మర మేష్, కోశాధికారి మహేందర్, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బోమ్మెర రాజయ్య, జిల్లా కోశాధికారి ధర్మపురి పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి పోస్టాఫీస్ నుంచి రాహుల్ గాంధీకి రాఖీ పంపుతున్న మహిళలు



బాలసదన్‌లో..

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడకలు

భిక్కనూరు/మహమ్మద్‌నగర్/సదాశివనగర్/మాచారెడ్డి/పల్వంచ/గాంధారి/ఎల్లారెడ్డిరూరల్/జుక్కల్/మద్నూర్/నసురుల్లాబాద్/పిట్లం/కామారెడ్డిటౌన్/ఎల్లారెడ్డి/లింగంపేట/ ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. మహమ్మద్‌నగర్ మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ పండుగను శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సదాశివనగర్ పోలీసుస్టేషన్‌లో ఎస్సై పుష్పరాజ్‌కు మహిళా సిబ్బంది రాఖీ కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. అడ్లూరు ఎల్లారెడ్డిలో సింగిల్‌విండో చైర్మన్ సదాశివరెడ్డి, సీడీసీ చైర్మన్ ఇర్షాద్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచారెడ్డి, పల్వంచ, గాంధారి మండలాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. ఎల్లారెడ్డి మండలంలో స్థానిక నాయకులు మదన్న రాఖీ పేరుతో మండలంలోని అన్నిగ్రామాలకు ఉచితంగా రాఖీలను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసి ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్‌పూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు జిలకర సత్యనారాయణ గ్రామంలో మదన్న రాఖీలతో పాటుగా ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో 150 చీరలను పంపిణీ చేశారు. జుక్కల్, పిట్లం, ఉమ్మడి మద్నూర్ మండలంలో సంతోషిమాత పుట్టినరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు రాఖీలు కట్టారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. నసురుల్లాబాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

రాహుల్ గాంధీకి పోస్టు ద్వారా రాఖీలు పంపిన బంజారా మహిళలు

ఎల్లారెడ్డి: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డి మండల బంజారా సోదరీమణులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎల్లారెడ్డి పోస్టాఆఫీస్ నుంచి రాఖీలను పోస్టు ద్వారా పంపి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ నాయక్, బంజారా మహిళలు నాయకులు వేద మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. లింగంపేట మండలంలో ఇళ్లన్ని ఆడపడుచుల రాకతో సందడిగా మారాయి. తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. గ్రామాలన్నీ ఆడపడుచుల రాకతో కొత్త దనాన్ని సంతరించుకున్నాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలు ప్రత్యేక పూజలు చేసి నూతన జంధ్యాలు ధరించారు. ఆర్టీసీ బస్సులు, బస్టాండ్‌లు మహిళలతో నిండిపోయాయి. మార్కెట్లో స్వీట్లు, పూల దుకాణాలు,రాఖీల దుకాణాలు జనంతో కిక్కిరిసాయి. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలసదనంలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రక్షబంధన్ కార్యక్రమం ఒకరికి ఒకరు రక్షగా ఉండాలని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తోటి వారి పట్ల మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో స్వరూపరాణి, రోటరీక్లబ్ అధ్యక్షుడు శంకర్, ట్రెజరర్ రమణ, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ కర్త బాలు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం అంగరంగవైభవంగా రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయన్నే అక్కలు, చెల్లెళ్లు వేరేవేరే ప్రాంతాల నుంచి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. రాఖీ పండగ అంటే అక్కలు, చెల్లెళ్లకు అన్నదమ్ములు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు.



పోచారం భాస్కర్‌రెడ్డికి రాఖీ కడుతున్న దృశ్యం



సబ్దల్‌పూర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం



మద్నూర్‌లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..



కామారెడ్డిలో..

2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని 2003 డీఎస్సీ పాత పెన్షన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2003 డీఎస్‌సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు పాత పెన్షన్‌కి అర్హులని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. 2003లో నోటిఫికేషన్ జారీ అయితే 2005లో నియామకాలు చేపట్టారని అలాంటప్పుడు వీరికి ఏ విధంగా నూతన పింఛన్ విధానాన్ని ఎలా వర్తింపజేస్తారని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. 20 ఏళ్లుగా తాము నష్టపోయామని హైకోర్టు తీర్పును ఇప్పటికైన ప్రభుత్వం అమలుచేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు విజయ్‌వర్ధన్, మండల బాధ్యులు గిరి, మనోహర్, అనిల్, రాము,శ్రీను, నరేష్, ఎల్లగౌడ్, దుర్గయ్య, శ్రీధర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీనివాసుని కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 9 (ఆంధ్ర జ్యోతి): కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని కల్యాణోత్సవం కన్నుల పండుగగా సాగింది. శ్రావణ మాసం శ్రవణానక్షత్రాన్ని పురస్కరించుకొని జెండా బాలాజీ మందిర్ ఆలయంలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేదప ండితులు వేదమంత్రోచ్ఛరణలతో శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీనివాసుల కల్యాణోత్సవాన్ని అ ర్చకులు వెలగలేటి నాగరాజచార్యులు జరిపా రు. కల్యాణంలోని ముఖ్యఘట్టాలైన పాదప్రక్షాళణం, మధుపర్కం, యజ్ఞోపవిత దారణ, గోపూజ, జీలకర్రబెల్లం, కన్యాదానం, మాంగళ్యసూత్రధారణ, మాలాపరివర్తన, తలంబ్రాలు, బ్రహ్మముడితంతును అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

టీయూలో ఐదో రోజు తీజ్ ఉత్సవాలు



తీజ్ ఉత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం

డిచ్‌పల్లి,ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో ఐదవ రోజు తీజ్ ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు యూనివర్సిటీ బీజేపీ స్టేట్ గిరిజన మోర్చ అధ్యక్షుడు డాక్టర్ బిలోజి నాయక్, గిరిజన శక్తి అధ్యక్షుడు శీనురాథోడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలని అన్నారు. గోదుమ బుట్టలకు తొమ్మిది రోజుల పాటు పూజలు చేసి యువతులు తమకు మంచి భర్త రావాలని కోరుకుంటారని అన్నారు. ఈకార్యక్రమంలో స్వామినాయక్, రాజు, ప్రకాష్ నాయక్, సోను పవర్, సాగర్ నాయక్, రాము, రాజు, సంతోష్ మనుమాన్, సచిన్, సంజయ్ పాల్గొన్నారు.

నేడు వీఆర్ఈసీలో పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

సుభాష్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్‌లో అడ్మిషన్లు పొందే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని వారు కోరారు.

అన్ని భాషలకు సంస్కృతం అమ్మ భాష



మద్నూర్‌లో మాట్లాడుతున్న సంస్కృత భాష పండితులు

మద్నూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : భారతీయ సంస్కృతికి సంస్కృతం ప్రతీరూపమని సంస్కృత భాషా ప్రచార సమితి నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పద్య కవి డా.బి. వెంకట్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయంలో సంస్కృతభాషా ప్రచార సమితి, తెలంగాణ సంస్కృత ఉపన్యాసక సంఘం, సంస్కృతభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విశ్వ సంస్కృతభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అన్ని భాషలకు సంస్కృతం అమ్మ భాషయని, సర్వ భాషలకు మూలం సంస్కృతమేనని పేర్కొన్నారు. నేటి ఆధునిక కంప్యూటర్‌కు అనువైన భాష, వేదాలు, పురాణాలు, శాస్త్రాలు, కావ్యాలు, స్మృతులు, రామాయణం, మహాభారతం తదితర గ్రంథాలు దేవనాగరి లిపిలో రచింపబడ్డాయని, సంస్కృతం అతిప్రాచీనమైన భాషయని, ఈ భాష ద్వారా మానవీయ మూల్యాలు, నైతిక విలువలు పెంపొందుతాయని గుర్తు చేశారు భారతదేశంలో అనేకమైన విశ్వవిద్యాలయాల్లో సంస్కృతం బోధింపబడుతుందని, అమెరికా నాసా వంటి అణు పరిశోధనా కేంద్రాలకు ఈ భాష ఆధారమై నిలిచిందని సూచించారు. ప్రతి ఒక్కరూ సంస్కృత భాషను నేర్చుకోవాలని అన్నారు.



పంపిణీకి సిద్ధంగా ఉన్న మట్టి వినాయక విగ్రహాలు

'ఎకో' దంతుడు

(5వ పేజీ తరువాయి)

మట్టి ప్రతిమలతో ఎలాంటి హానీ ఉండదు. ఇందులో సందేహానికి ఆస్కారం లేదు. ఖర్చూ తక్కువే అవుతుంది. నీటిలో నిమజ్జనం తరువాత ప్రతిమలు కరిగిపోతాయి. రసాయనాలతో చేసిన ప్రతిమలతో పోల్స్తే మట్టి ప్రతిమలను తక్కువే వాడుతున్నారు. ఎంత అవగాహన కల్పిస్తున్నా మట్టి ప్రతిమల మండపాల సంఖ్య పెరగడం లేదు. మట్టి వినాయకులను బంక మట్టితో చేస్తారు. ఎలాంటి రంగులు పూయరు. దీంతో నీటి కాలుష్యం ఉండదు. కర్రలు, వరిగడ్డి, మట్టి ఇవన్నీ నీటిలో కరుగుతాయి. మళ్లీ ఎరువుగా తయారవుతాయి.

బాల గంగాధర తిలక్..

స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆనాటి బ్రిటీష్ గవర్నర్ జనరల్ భారతీయుల వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాశారు. అప్పుడు సభలు, సమావేశాలకూ అనుమతుల్లేవ్. ఆ సమయంలో స్వాతంత్ర్యోద్యమ నాయకుడు బాల గంగాధర తిలక్ గణేశ్ ఉత్సవాలు, ఛత్రపతి శివాజీ మహరాజ్ ఉత్సవాలు ప్రారంభించారు. ఉత్సవ పందిళ్ల దగ్గర పోగైన జనాలలో స్వాతంత్ర్యోద్యమ కాంక్షను బలోపేతం చేసే విధంగా ప్రేరేపించారు.



పోలీసు సమీక్షలో మాట్లాడుతున్న సీపీ సాయిచైతన్య

వినాయక చవితి ఏర్పాట్లపై సీపీ సమీక్ష

సుభాష్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరాల నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ సాయిచైతన్య శనివారం సమీక్ష నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. విగ్రహాలను వివాదాస్పద ప్రదేశాలలో, ప్రజలు తిరిగే రోడ్లపైన గణేష్ మండపాలను ఏర్పాటు చేయరాదన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా, పశువులను, కుక్కలను మండపాల్లోకి రానివ్వకుండా దీపాలను కిందపడవేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాలను పార్కింగ్ కోసం తగిన దూరంలో నిర్దేశించిన ప్రదేశంలో ఉంచాలని మండపాల వద్ద వాలంటీర్లకు తప్పనిసరిగా ఫొటో ఐడీ కార్డు ఉండేలా చూడాలన్నారు. మండపాల వద్ద టపాకాయలు, ఇతర మందుగుండు సామగ్రి ఉంచరాదని, సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచాలని ఏసీపీ అనుమతి లేనిదే లౌడ్ స్పీకర్‌లు వినియోగించవద్దని, విద్యుత్ కనెక్షన్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌ను సంప్రదించి తీసుకోవాలని సూచించారు. సున్నితమైన సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని వర్షాకాలం అయినందున పోలీసులు రెయిన్‌కోర్ట్ దగ్గర ఉంచుకోవాలని, రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు ఉపయోగించకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమీక్షలో అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు రాజావెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం, సీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

చేపా.. చేపా.. ఎప్పుడొస్తావు!

(5వ పేజీ తరువాయి)

పేర్కొంటున్నారు. అయితే సమయానికి వదిలినట్లయితే మరింత చేపల ఉత్పత్తి వచ్చేదని మత్స్యకారులు భావిస్తున్నారు. సకాలంలో చేప పిల్లలను వదలక అన్ని రకాలుగా నష్టం జరుగుతుంది. ప్రధానంగా ఈ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో దళారులే బాగుపడుతున్నారని మత్స్యకారులకు ఒరిగిందేమి లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను త్వరగా ప్రారంభించి ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని మత్స్యకార్మిక సొసైటీలు కోరుతున్నారు.

పంపిణీ చేసిన చేప పిల్లల వివరాలు

సంవత్సరం	విడుదల చేసినవి (కోట్లలో)	ఉత్పత్తి (టన్నుల్లో)
2016-17	1.15	3459
2017-18	3.04	7848
2018-19	2.88	7445
2019-20	2.88	7106
2020-21	3.28	7940
2022-23	2.50	7810
2023-24	2.78	7920
2024-25	1.38	3630

ఎలాంటి ఆదేశాలు రాలేవు

• శ్రీపతి, జిల్లా మత్స్యశాఖాధికారి

ఈ ఏడాది జిల్లాలోని చెరువుల్లో చేప పిల్లల పంపిణీకి సంబంధించిన టెండర్ల విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు టెండర్లు నిర్వహించి నాణ్యమైన చేప పిల్లలు పంపిణీ చేస్తాం. ఇటీవల చేప పిల్లల పంపిణీకి బడ్జెట్ కేటాయించినట్లు సంబంధిత శాఖ మంత్రి ప్రకటించారు. త్వరలోనే కార్యక్రమం ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది.

శివాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు

సదాశివనగర్ ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమర్లబండ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస రెండవ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గిరిష్ పంతులు శివాష్టకం, బిల్వాష్టకం, సహస్రనామ ఉచ్ఛరణతో శివలింగానికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - సార్ మేడమ్
ప్రియా 70 - హరిహర వీరమల్లు
ప్రియా 35 - మహావతర్ నరసింహ

బాన్సువాడ

మహేశ్వరి - కింగ్‌డమ్
వెంకటేశ్వర - మహావతార్ నరసింహా

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	140	170
వెన్‌కాబ్(కిలో)	130	160	190

